ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.19.09.2025 సమయం. 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పలు పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో వరస సమావేశాలు నిర్వహిస్తున్నారు.
2. తెలంగాణ కుంభ మేళగా పిలుచుకునే మేడారం జాతర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
3. హైదరాబాద్ లో భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా వుండాలని, పునరావాస కేంద్రాల్లో సదపాయాలు కల్పించాలని ఇన్ ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.
4. ఈరోజు పది జిల్లాల్లో భారీ వర్షాలు కురవవచ్చని, మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం వుందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

రేవంత్ ఢిల్లీ

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ పలువురు దేశ, విదేశీ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో ఢిల్లీలో ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలు జరుపుతున్నారు. ఇందుకోసం నిన్న ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లారు. ఇందులో భాగంగా.. ఈరోజు న్యూజెర్సీ గవర్నర్ ఫిలిప్ డి.మర్ఫీతో ఈ ఉదయం సమావేశమయ్యారు. అమెజాన్, కార్ల్‌స్‌బర్గ్, గోద్రేజ్, ఉబర్ ప్రతినిధులతో సమావేశపై పెట్టుబడుల గురించి చర్చిస్తారు. అలాగే, పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు, సీఈఓ బోర్గే బ్రెండేతోనూ ఆయన చర్చలు జరుపుతారు. రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య అవకాశాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించేందుకు ఈ సమావేశాలు దోహదపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

డెస్క్

మేడారం మాస్టర్ ప్లాన్

తెలంగాణ కుంభమేళాగా పిలుచుకొనే మేడారం జాతరకు సంబంధించి ఆదివాసీ గిరిజన సంస్కృతీ సాంప్రదాయాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మాస్టర్ ప్లాన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం లభించిన వెంటనే ఆధునీకరణ పనులు ప్రారంభించి వందరోజుల్లోగా పనులు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. నిన్న సచివాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి మాస్టర్ ప్లాన్‌పై ఆయన సమీక్షించారు.

పీఎన్

ప్రసార భారతి ఛైరన్

ప్రసార భారతి ఛైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ రెండురోజుల పర్యటనపై హైదరాబాద్ చేరుకున్నారు. ఆయన ఈ సందర్భంగా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రాన్ని సందర్శిస్తున్నారు. ప్రజా ప్రసారాల పనితీరును, కార్యక్రమాలను ఆయన సమీక్షిస్తారు. హైదరాబాద్ రాజీవ్ గాంధీ

అంతర్జాతీయ విమానాశ్రయంలో ఛైర్మన్ కు ఆకాశవాణి హైదరాబాద్ క్లస్టర్ హెడ్ హరి సింగ్, ప్రాంతీయ వార్తా విభాగం అధిపతి M S మహేష్, దూరదర్శన్ హైదరాబాద్ కేంద్రం ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఛైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ రేపు దూరదర్శన్ హైదరాబాద్ కేంద్రాన్ని సందర్శిస్తారు.

MSL

బీజేపీ ప్రెసిడెంట్

వేద విద్య విద్యార్థుల్లో జ్ఞానం మాత్రమే కాకుండా ధర్మబద్ధత, దేశభక్తి, సాంస్కృతిక విలువలను కూడా పెంపొందిస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైదరాబాద్ కుంట్లూరు గ్రామంలో ఉన్న శ్రీ వేదవ్యాస పాఠశాల ట్రస్ట్ ను సందర్శించి ఆయన మాట్లాడుతూ... సమాజ వృద్ధి, భవిష్యత్ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. నలందా, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాల కాలంలోనూ వేద సంపద దేశాభివృద్ధికి కేంద్రంగా నిలిచిందని గుర్తు చేశారు.

పిఎన్

జేఎన్టీయూ లేఖలు

విద్యార్థుల నైపుణ్యాలకు మెరుగుపెట్టేందుకు అవకాశం కల్పించాల్సిందిగా జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూహెచ్) పలు కంపెనీలకు లేఖలు రాసింది. ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలతో పాటు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి సంస్థలు, బీహెచ్ఈఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు ఈమేరకు లేఖలు రాసినట్లు అధికారులు తెలియజేశారు. తమ యూనివర్సిటీలో చదివే విద్యార్థుల నైపుణ్యాలు పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని వివరించారు.

డెస్క్

Seva Parv-7

మహిళా సాధికారత

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సేవా-సుపరిపాలనే మంత్రంగా దేశంలో పరివర్తన కోసం నిరంతరం కృషి చేస్తోంది. సేవా పర్వ్ - సీరీస్ లో భాగంగా, మోదీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా మహిళా సాధికారతను బలోపేతం చేసిన వైనంపై ఈ రోజు ప్రత్యేక కథనాన్ని అందిస్తున్నాం.

*"సామాజిక, న్యాయ, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళల సాధికారత కోసం గత 11 ఏళ్లలో ప్రభుత్వం శాశ్వత, సమగ్ర విధానాలను అవలంబిస్తూ వచ్చింది. నారి శక్తి - ఇప్పుడు ఒక జాతీయ లక్ష్యం. పట్టనాల్లో - గ్రామాల్లో చిన్నా - పెద్దా ఎవరైనా, ప్రతి మహిళా స్వావలంబనతో, గౌరవంగా సురక్షితంగా జీవించెలా సాధికారత కల్పిస్తోంది. గత డిసెంబర్‌లో హర్యానాలో బీమా సఖి పథకాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇలా చెప్పారు.*

*(PM BYTE)*

*బేటీ బచావో బేటీ పఢావో పథకం ఆశించిన ఫలితాన్ని సాధించీంది. సుకన్య సమృద్ధి యోజన (SSY) దేశ వ్యాప్తంగా లక్షలాది మంది యువతులకు ఆశాకిరణంగా మారి వారికి సాధికారత సాధనం అయింది. స్వయం సహాయక మహిళా బృందాలు ఏటా కనీసం లక్ష రూపాయల ఆదాయంపొందేల ప్రభుత్వం లఖ్పతి దీదీ కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తోంది. స్వయం సహాయక బృందంలో చేరడం ద్వారా తమ జీవితం ఎలా మెరుగుపడిందీ లబ్దిదారు ఇలా వివరించారు.*

*(S/B)*

*అట్టడుగు స్థాయి పాలన మొదలు రక్షణ దళాలు, విమానయానం వరకు, మహిళలు ఇప్పుడు అన్ని రంగాలలో ముందున్నా రు. సమ్మి ళిత, స్థిరమైన జాతీయ వృద్ధిని నడిపిస్తున్నా రు."*

ఎంఎస్ఎల్, పిటిసి రాజన్న సిరిసిల్ల

అసిఫాబాద్ వన్యప్రాణులు

అసిఫాబాద్ జిల్లాలో వన్య ప్రాణులను వేటాడిన కేసుల్లో నిందితులకు త్వరగా శిక్ష పడేలా చూడాలని జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పి చిత్తరంజన్, కాగజ్ నగర్ ఎస్.డి.ఓ సుశాంత్ సుఖదేవ్ తో కలిసి డిపిఓ కార్యాలయంలో టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టాస్క్ ఫోర్స్ సిబ్బంది, పోలీసు, అటవీశాఖ సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు.

పిటిసి అసిఫాబాద్

నిర్మల్ స్వస్త్ నారీ

మహిళలు సంపూర్ణంగా ఆరోగ్యంగా వుండాలనే లక్ష్యంతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని నిర్మల్ జిల్లా వైద్య విధాన పరిషత్ ఇన్చార్జ్ సురేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కింద నర్సాపూర్ లో 30 పడకల ఆసుపత్రిని ప్రారంభించామని ఆయన ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

(బైట్ – సురేష్)

పీటీసీ – నిర్మల్

ఖమ్మం PMKSY

వర్షాభావ పరిస్థితులను అధిగమించి బీడు భూముల్లో సైతం సరైన పద్ధతిలో సేద్యం చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి సంచాయి యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రామ రైతు స్వర్ణాకర్ కేంద్ర ప్రభుత్వం తమకు వ్యవసాయ ఉత్పత్తులను సబ్సిడీ ధరలకు అందజేసిందని ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

(బైట్ – స్వర్ణాకర్, ఖమ్మం జిల్లా)

పీటీసీ - ఖమ్మం జిల్లా

పొన్నం టెలీ కాన్ఫరెన్స్

హైదరాబాద్ లో కురుస్తున్న భారీ వర్షాలు, తీసుకుంటున్న చర్యలపై జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్, విద్యుత్, హెల్త్ తదితర విభాగాల అధికారులతో జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి ప్రజలకు తెలిసేలా చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. విద్యుత్ స్తంభాల, విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని, మ్యాన్ హోల్ మూతలు తెరవకుండా చూడాలని సూచించారు.

పీఎన్

వెదర్

బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలియజేసింది. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి సహా పది జిల్లాల్లో ఈరోజు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మిగతా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో కూడా ఒక మోస్తరు వర్షాలు కురవ వచ్చని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

పీఎన్

సిరిసిల్ల స్వచ్ఛతా హీ సేవ

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా మార్చుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పంచాయతీ అధికారి బండి ప్రదీప్ కుమార్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ..

(బైట్ – బండి ప్రదీప్ కుమార్)

పీటీసీ - సిరిసిల్ల

SANGAREDDY వర్షాలు

సంగారెడ్డి జిల్లాలో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. నిన్న కూడా జిల్లా కేంద్రంలో కురిసిన భారీ వర్షంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. జిల్లాలో అత్యధికంగా

రామచంద్రపురంలో 9.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. లింగంపల్లిలో 8.7సెంటీమీటర్లు నమోదయ్యింది.

పీటీసీ - సంగారెడ్డి

ఆర్టీసీ

బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాష్ట్రవ్యాప్తంగా 7 వేల 700 ప్రత్యేక బస్సులను నడపనుంది. ఇవి రేపటి నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు నడుస్తాయి.

ఎన్.ఎస్.డి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

న్యూ ఢిల్లీలోని ప్రవాసీ భారతీయ కేంద్రంలో నిర్వహించిన "అస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్, బ్లాక్స్ ప్రోగ్రాం (ADP-ABP 2.0) భవిష్యత్ దిశ" వర్క్ షాప్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్ షాప్‌లో దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాల ప్లానింగ్ సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

పీటసీ - భద్రాద్రి కొత్తగూడెం

నల్లగొండ భూభారతి

భూ భారతి చట్టం అమలులో భాగంగా సాదా బైనామా ధరఖాస్తులను పరిశీలించి నోటీసులు జారీ చేయాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు అధికారులను ఆదేశించారు.

పిటిసి నల్గొండ

అసిఫాబాద్ - పోషకాహారం

చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా అంగన్వాడి కేంద్రాల నిర్వాహకులు చూడాలని కొమరం భీం అసిఫాబాద్ జిల్లా ఆస్పరేషన్ బ్లాక్ అధికారి డాక్టర్ బాలరాజు రాజారామ్ సూచించారు.

పిటిసి అసిఫాబాద్